క్లుప్తంగా

సస్యరక్షణ చర్యలతో పంటలను కాపాడుకోవాలి

● జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్



సంగెం: సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటలను కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ సూచించారు. గవిచర్ల, తీగరాజుపల్లి గ్రామాల్లోని వరి, మొక్కజొన్న పంట క్షేత్రాలను గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. జాతీయ ఆహారభద్రతా మిషన్ కన్సల్టెంట్ సారంగం, టెక్నికల్ ఏఓ శ్రీధర్, సంగెం ఏఓ యాకయ్య, ఏఈఓలు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



వర్ధన్నపేట : వెనుకబడిన సామాజిక వర్గాలకు కార్పొరేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించడంతో పట్టణంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు చిత్రపటాలతో ముద్రించిన ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మాట్లాడారు. కార్పొరేషన్ల ఏర్పాటు హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి బాలకృష్ణ, ఐత యాకాంతం, మల్లెపాక సమ్మయ్య, చెరుపెల్లి బాబు, జనగాం చంద్రమోహన్, కొండేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్ల్ మార్క్స్ వర్ధంతి



నర్సంపేట : పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో కార్ల్ మార్క్స్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్ల్ మార్క్స్ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోరబోయిన కుమారస్వామి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్ల్ మార్క్స్ ప్రపంచ మానవజాతి చరిత్రను మలుపు తిప్పిన మహనీయుడని కొనియాడారు. కార్ల్ మార్క్స్ ఆశయ సాధనకు కృషి చేయాలని శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కలకోటి అనిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



రాయపర్తి : వరంగల్ పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఎస్సై వడ్డే సందీప్‌కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సురేశ్, తూళ్ల సంపత్, సుమన్, మహేందర్, గొల్లెన రమేశ్, కత్తుల శ్రీనివాస్, లక్ష్మణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని దాసరిపల్లికి చెందిన దాసరి సాంబరెడ్డి జ్ఞాపకార్థం డీఆర్ఆర్ చారిట్రబుల్ ఆధ్వర్యంలో మహేశ్వరంలోని యూత్‌కు గురువారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న అభిమాని

గీసుకొండ : ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్‌రెడ్డి గెలుపొందితే కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామికి నూటొక్క కొబ్బరి కాయలు కొడతానని ఎలుకుర్తికి చెందిన గొర్రె నర్సయ్య మొక్కుకున్నాడు. గురువారం ఎమ్మెల్యే లక్ష్మీనర్సింహస్వామి సన్నిధికి ఎమ్మెల్యే రావడంతో కొబ్బరి కాయలను ఆయన సమక్షంలోనే దేవుడికి కొట్టి మొక్కు తీర్చుకుని అభిమానం చాటుకున్నాడు.

ఎంహెచ్‌డీ మండల కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట : మాదిగ హక్కుల దండోర (ఎంహెచ్‌డీ) మండల కమిటీని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుమ్మల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా తూల్ల సంపత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల రాజు, కొండేటి బాలకృష్ణ, తుమ్మల శోభన్‌బాబు, జలగం ప్రసాద్, కొండేటి రాంబాబు, చల్లా కనకయ్య, కందిక సారయ్య, ఐత ఎల్లయ్య, బిర్రు వెంకన్న, దాసరి వీరన్న, తుమ్మల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో వసతుల కల్పనకు పెద్దపీట

● టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి



నెక్కొండ : రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు



నల్లబెల్లి : పనులను ప్రారంభిస్తున్న వీఓ అధ్యక్షులు

నెక్కొండ : పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బొల్లికొండ, గొల్లపల్లి గ్రామాల్లో చేపట్టిన సీసీ, చంద్రగొండలో చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం బంజరుపల్లి, ముదిగొండ గ్రామాల నడుమ ఉన్న సీతారాంపురం మాటు (వట్టివాగు)ను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న మాటు మరమ్మతు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, నాయకులు బానోతు శ్రీధర్, కుసుమ చెన్నకేశవులు, బక్కి నరేశ్, అప్పం శ్రీను, సంపత్, యాదగిరి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నల్లబెల్లి : మండలంలోని నారక్కపేటలో చేపట్టిన గ్రామైఖ్య సంఘం (వీఓ) భవన నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పాఖాల, ఓరుగల్లు గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు గడ్డి లక్ష్మి, కదిరిక సంధ్య భూమి పూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినందుకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నారక్కపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొలిపాక పైడి, నాయకులు అత్తె నవీన్, సూబోయిన రాంబాబు, చిందం కుమారస్వామి, వడ్లూరి రమేశ్, గుండాల రాజకొంరయ్య, కొడూరు రాజసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

కాల్వకట్టను తెంపకుండా చూడాలి



కాల్వకు అడ్డంగా ఉన్న చెట్టును జరుపుతున్న రైతు



తెగిన చాలమర్లకుంటకు వచ్చే కాల్వ

రాయపర్తి : మండలంలోని మైలారం చాలమర్లకుంటకు వచ్చే నీటి కాల్వను గుర్తుతెలియని వ్యక్తులు తెంపుతున్నారని ముదిరాజ్‌కులస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్సారెస్పీ కెనాల్ నీటిని వేరేవైపు మళ్లిస్తున్నారని పేర్కొన్నారు. రూ.30 వేలు ఖర్చు చేసి కాల్వలో చెట్లు, ముళ్లపొదలు తొలగించినట్లు తెలిపారు. చాలమర్లకుంట నిండిన తర్వాత వేరే కుంటలకు వెళ్లేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముదిరాజ్ సంఘం సర్పంచ్ బోయిని కుమార్, కార్యదర్శి బోయిని కుమార్, బాధ సుధాకర్, మల్లేష్, వెంకటేశ్ పాల్గొన్నారు.

‘శ్రీచైతన్య’లో ఫ్యామిలీ ఫెస్ట్



నర్సంపేట : పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌లో గురువారం ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్‌రావు మాట్లాడారు. సమాజంలోని ప్రతీఒక్కరికి మానవ విలువలు ఉండాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు పెంపొందించేలా బోధిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ శ్రీహరి, డీన్ రాజ్‌కుమార్, ప్రైమరీ సెక్షన్ ఇన్‌చార్జ్ రమేశ్, పీపీటీ ఇన్‌చార్జ్ శోభ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న కమిషనర్ జోనా

వర్ధన్నపేట : మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ జోనా తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో ఆయన వైద్య పరీక్షలు చేయించుకుని మాట్లాడారు. మున్సిపల్ సిబ్బందికి, అధికారులకు, కార్మికులకు వైద్యశిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నట్టు చెప్పారు. కార్మికులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే విధులు నిర్వర్తించగలరని చెప్పారు. కార్యక్రమంలో మేనేజర్ కిరణ్, ఆర్ఐ శ్రవణ్, సంతోశ్, విజయ్, కుమారస్వామి పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలుడి మృతి

పర్వతగిరి : మండలంలోని మోత్యతండాకు చెందిన జశ్వంత్ (8) వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈనెల 4న తండాలో దుర్గమ్మ పండుగ సందర్భంగా ఏర్పాట్లు చేస్తుండగా విద్యుత్ వైర్లు తెగిపడిన ఘటనలో మరో ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. జశ్వంత్ మృతదేహానికి ఎంజీఎంలోని మార్చురీ వద్ద వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, నాయకులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోమల

దుగ్గొండి : వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీపీ కాట్ల కోమల కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె అధికారులతో సమీక్షించారు. గ్రామాల వారీగా మంచినీటి వనరులు, వాటిలో నీటి లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా అద్దె బావులు తీసుకోవడం, కొత్తగా బోర్లు వేయడం, తదితర వివరాలు సేకరించారు. మంచినీటి కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టడానికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. గ్రామాల్లో ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేసి వేసవి నీటి ఎద్దడిని అధిగమించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఎంపీడీఓ లెక్కల అరుంధతి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, ఏఈలు మౌనిక, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త లోడె వీరస్వామి (50) గురువారం మృతి చెందగా దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబానికి ఆ పార్టీ నాయకులు రూ.9 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరబోయిన చిన్న నర్సయ్య, నాయకులు కంచరకుంట్ల నర్సింహారెడ్డి, బొమ్మినేని భరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాంతికృష్ణ ఆచార్యకు సన్మానం



శాంతికృష్ణను సన్మానిస్తున్న మంత్రి సీతక్క



ఎంపీడీఓను సన్మానిస్తున్న నాయకులు

పర్వతగిరి : మండలంలోని చౌటపల్లికి చెందిన గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో సన్మానించారు. కార్యక్రమంలో భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, తదితరులు శాంతికృష్ణ ఆచార్యను అభినందించారు.

ఎంపీడీఓకు..

పర్వతగిరి : స్థానిక ఎంపీడీఓగా విధులు నిర్వహించి బదిలీ అయిన చక్రాల సంతోశ్‌కుమార్‌ను మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంపీడీఓకు శాలువా కప్పి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఎంపీపీ కమల పంతులు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సర్వర్ పాల్గొన్నారు.

పరామర్శ

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు, ఆరెగూడెం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నెబోయిన వెంకటయ్య, ఇటికాల భానుప్రకాశ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పరామర్శించారు. అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎంపీటీసీ బండి అనూష రాజబాబు ఉన్నారు.

నివాళి

నర్సంపేట : పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు శీలం సత్యనారాయణ సతీమణి శాంతమ్మ గురువారం మృతి చెందగా ఆమె మృతదేహానికి ఆ పార్టీ నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ రాంబాబు, నాయకులు వీరన్న, నాయకులు సప్తగిరి, ప్రవీణ్, రఘు పాల్గొన్నారు.

మంగళవారిపేటలో..

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేటకు చెందిన సోమిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రావు, ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యడ్ల భిక్షంరెడ్డి, మోడెం ఎల్లాగౌడ్, లాల్‌పాహెబ్, శుక్రు మియా, రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి



పిల్లలకు పోషకాహారం తినిపిస్తున్న సత్యవతి

రాయపర్తి : చిన్నారులకు తప్పనిసరిగా పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి కోరారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్–3లో గురువారం నిర్వహించిన పోషణమాసం కార్యక్రమాన్ని చిన్నారికి పోషకాహారం తినిపించి ఆమె ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత రాంచందర్, పీఎస్ హెచ్ఎం సింగారపు రాజయ్య, ఏఎన్ఎం జయలత, అంగన్‌వాడీ టీచర్లు ఐత విజయరాణి, శశిరేఖ, చంద్రకళ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మస్థైర్యం పెంపు

రాయపర్తి : కరాటేతో ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంఈఓ నోముల రంగయ్యతో కలిసి గురువారం కరాటే బెల్ట్‌లను ఎంపీపీ అందజేసి మాట్లాడారు. కరాటే మాస్టర్ చిన్నాల కుమారస్వామి మాట్లాడుతూ ఏప్రిల్ 2న సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గర్ల్స్ కరాటే పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు అభిషేక్, అఖిల, పూజ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ మేళా

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, కొండూరు ప్రభుత్వ హైస్కూళ్లలో గురువారం ఎఫ్ఎల్ఎన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కాంప్లెక్స్‌ల పరిధిలోని పాఠశాలల విద్యార్థులతో ప్రయోగాత్మక ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కొండూరులో నిర్వహించిన మేళాను నోడల్ ఆఫీసర్ సుజన్‌తేజ పరిశీలించారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు గారె కృష్ణమూర్తి, పద్మలత, ఉపాధ్యాయులు రమేశ్, గోవర్ధన్, ప్రవీణ్‌రెడ్డి, సమ్మారెడ్డి, రోజారాణి, రోహిణీదేవి, మమత, సీఆర్పీ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి

నెక్కొండ : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో గుంటూర్–సికింద్రాబాద్ మధ్య నడిచే శాతవాహన ఎక్స్‌ప్రెస్ సహా మరిన్ని రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో గురువారం కలిసి వినతిపత్రం అందజేసింది. తొలుత గురువారం తెల్లవారుజామున స్టేషన్‌కు చేరుకున్న తిరుపతి–సికింద్రాబాద్ మధ్య నడిచే పద్మావతి ఎక్స్‌ప్రెస్‌కు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. రైలు డ్రైవర్లను శాలువాలతో సన్మానించారు. మంత్రిని కలిసిన వారిలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధులు అంబాల రాంగోపాల్, పులి ప్రసాద్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాపాక సందీప్, నెక్కొండ పట్టణ రైల్వే అవేర్నెస్ ఫోరం సభ్యుడు గోరంట్ల వెంకటనారాయణ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అనంతుల మురళీధర్, తదితరులున్నారు.

సర్టిఫికెట్ కోర్సులతో ప్రయోజనం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్

నర్సంపేట : సర్టిఫికెట్ కోర్సులతో విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ తెలిపారు. పట్టణంలోని ఆ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సర్వీసెస్ మార్కెటింగ్‌పై తలపెట్టిన సర్టిఫికెట్ కోర్సును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో సేవా రంగం చాలా ఆధిపత్యంలో ఉన్న క్రమంలోనే సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించినట్టు తెలిపారు. మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని కళాశాలలోని అన్ని విభాగాల్లో సర్టిఫికెట్ కోర్సులు అందిస్తామన్నారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.విష్ణుకుమార్ మాట్లాడుతూ బ్యాంకింగ్, బీమా, పర్యాటక, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎంటర్‌టైన్‌మెంట్, తదితర రంగాల్లో అవలంబిస్తున్న మార్కెటింగ్ పద్ధతులను అధ్యయనం చేయడానికి కోర్సు ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన మార్కెటింగ్ పద్ధతులను సృష్టించేలా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, డాక్టర్ పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో నిబంధనలు తప్పనిసరి



షాపును తనిఖీ చేస్తున్న ఏఓ రాంనర్సయ్య

వర్ధన్నపేట : ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల విక్రయాల్లో షాపుల యజమానులు ప్రభుత్వ, వ్యవసాయ శాఖ నిబంధనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి రాంనర్సయ్య కోరారు. పట్టణంలోని ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల షాపుల్లో గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పలు శాంపిళ్లు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు ఇవ్వడంతోపాటు బిల్లులో విక్రయించిన సరుకుకు సంబంధించిన బ్యాచ్ నెంబరు, ఇతర వివరాలు రాయాలని స్పష్టం చేశారు. ధరల పట్టికతో కూడిన బోర్డు అందరికీ కనిపించేలా ఏర్పాటు చేసి స్టాకు వివరాలు, ధరలు, నమోదు చేయాలని చెప్పారు. రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకుని భద్రపర్చుకోవాలని కోరారు. తనిఖీల్లో ఏఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



వర్ధన్నపేట : విద్యార్థులతో ఉపాధ్యాయులు



ఖానాపురం : మంగళవారిపేటలో..

వర్ధన్నపేట : పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై అలరించారు. గురువారం నిర్వహించిన స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులను తలపించేలా విధులు నిర్వర్తించి ఆకట్టుకున్నారు. హెచ్‌ఎంగా పూజారి రేణుశ్రీ, ఉపాధ్యాయులుగా సాయిప్రీతి, కావ్య, శృతి, సాత్విక, అన్వేశ్, రాజ్‌కుమార్, యుగంధర్, అభి, అనుపాల్, శివ, చిన్న వ్యవహరించి అబ్బురపర్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, పసునూరి నరసయ్య, బ్యూలా బ్యాట్రిస్, రాజకుమారి, తిరుమల, అనిత పాల్గొన్నారు.

మంగళవారిపేటలో..

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పాలన వేడుకల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల్లా వ్యవహరించి తరగతులు బోధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంగా పులిచేరు కార్తీక్, ఎంఈఓగా భూక్య చైతన్య, ఉపాధ్యాయులుగా నీరజ, అక్షిత, మేఘన, శ్రావణి, సాత్విక్, సాయితేజ, రిత్విక్, వినయ్ వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదివితే మెరుగైన ఫలితాలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నర్సంపేట : ఏకాగ్రతతో చదివితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పట్టణంలోని జెడ్పీ బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పోదెం కాంతారావు స్పష్టం చేశారు. ఆ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు చేసి, పాటలు పాడారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కాంతారావు మాట్లాడారు. ప్రణాళికాయుతంగా చదువుకుని 10 జీపీఏ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.రాజేశ్, ఎస్.వాణి, కే.శౌరీ అసంతీన, పి.నరేందర్, బి.సురేశ్‌కుమార్, ఎస్.రవీందర్‌రెడ్డి, పి.రాధిక, ఎల్.భాస్కర్, ఏ.రవి, మల్లయ్య, బి.నిర్మల, సుజాత, స్వామి, స్వరూప, ఎస్.విజయలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

నేటి నుంచి ‘గాలికుంటు’ నివారణ టీకాలు

సంగెం : నేటి (శుక్రవారం) నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామని పశువైద్యాధికారి డాక్టర్ వల్లె రాజు తెలిపారు. నేడు చింతలపల్లి, 16న కృష్ణానగర్, 18న సంగెం, కాపులకనపర్తి, 19న కుంటపల్లి, 20న గాంధీనగర్, 21న కొత్తగూడెం, కాట్రపల్లి, 22న తిమ్మాపూర్, 23న ఎల్గూర్ రంగంపేట, 25న ఎల్గూర్ స్టేషన్, లోహిత, 26న బీకోజీనాయక్ తండా, 27న నర్సానగర్, 28న తీగరాజుపల్లి, రామచంద్రాపురం, 29న సోమ్లాతండా, 30న మొండ్రాయి, ఏప్రిల్ 1న గొల్లపల్లి షాపూర్, 2న ముమ్మిడివరం, 3న నల్లబెల్లి, 4న వెంకటాపూర్, 5న నార్లవాయి, 6న పల్లారుగూడ, 7న వీఆర్ఎన్ తండా, 8న పోచమ్మతండా గ్రామాల్లో పశువులకు టీకాలు వేయనున్నట్టు వివరించారు.

నెక్కొండ : స్థానిక పశు వైద్యశాలలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మమత మీడియాతో మాట్లాడారు. నేటి నుంచి వచ్చే నెల 15 వరకు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్టు తెలిపారు.

ఖానాపురం : మండలంలో నేటి నుంచి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్టు మండల పశు వైద్యాధికారి శ్రీలక్ష్మి తెలిపారు. ఏప్రిల్ 12 వరకు పశువులకు టీకాలు వేయనున్నట్టు చెప్పారు.

నాణ్యతా లోపంతో కుంగిన రోడ్డు

చెన్నారావుపేట : చెన్నారావుపేట నుంచి ఉప్పరపల్లి మీదుగా మచ్చాపురం వరకు చేపట్టిన రోడ్డు పనులు నాణ్యత లోపంతో చేపట్టడంతో ఉప్పరపల్లిలో రోడ్డు కుంగింది. సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి నాసిరకంగా పనులు నిర్వహిస్తున్నాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ కొరవడడంతోనే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు జరుగుతుండగానే రోడ్డుకు గుంతలు పడుతున్నాయని ప్రజలు బహిరంగంగానే మండిపడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుంగిన రోడ్డును పరిశీలించి నాణ్యమైన పనులు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని గొర్రెకుంట గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ల శరత్ గురువారం ప్యాడ్లు, కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతిర్మయి, పీఈటీ రఘువీర్‌ప్రసాద్, సీఆర్పీ రవి పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

చెన్నారావుపేట : స్థానిక సిద్ధేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవ వేడుకల కానుకలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం లెక్కించారు. రూ.13 వేల 60 విలువైన కానుకలు వచ్చినట్టు అర్చకులు తెలిపారు.